


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 14 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 5


## ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ర్యాలీలు, డిజె లకు అనుమతులు లేదు
- రోడ్డు ప్రమాదాల నివారనే లక్ష్యం
- గంజాయి రవాణాపై పటిష్ట నిఘా: జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు

**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** ఈ నెలలో 14, 17వ తేదీలలో జరిగే 2, 3వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు కోరారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని డిఎస్పి, సీఐలు, ఎస్ఐ లతో సమావేశం నిర్వహించడం జరిగింద న్నారు. ఈ 17న ఎన్నికల అనంతరం ఫలితాలు వచ్చాక ర్యాలీలు, డిజె లకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారనే తమ లక్ష్య మని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి రవాణాపై పటిష్ట నిఘా

మిగతా 2 లో...



## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 13, ప్రజా జ్యోతి:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కొత్తగూడెం క్లబ్ నందు ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన తాగునీటి వసతి, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే పీ.ఓలు, ఓ.పీ.ఓలతో కూడిన పోలింగ్ బృందాలన్నీ హాజరయ్యారా లేదా అన్న విషయాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి లోటుపాట్లు, గందరగోళానికి తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని

మిగతా 2 లో...

## ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

లొంగిపోయిన వారిపై 10లక్షల రివార్డ్




**చర్ల, డిసెంబర్ 13:(ప్రజాజ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని గరియాబంద్ పోలీసులు మరో పెద్ద విజయాన్ని సాధించారు.రివార్డ్ కలిగిన ఇద్దరు నక్సలైట్లు లొంగిపోయారు. ఇద్దరు నక్సలైట్లు ఒక్కొక్కరు 5 లక్షల రివార్డ్ తీసుకుంటున్నారు.లొంగిపోయిన నక్సలైట్లను ఒక పురుషుడు ఒక మహిళగా గుర్తించారు, ఇద్దరూ ఏరియా కమిటీ సభ్యులు. గరియాబంద్ పోలీసుల పన్నా మోడోల్ పునరావాస విధానంతో ప్రేరణ పొందిన వారు లొంగిపోవాలని నిర్ణయించుకున్నారు. వారు శనివారం గరియాబంద్

మిగతా 2 లో...

## మావోయిస్టుల డంపు స్వాధీనం



**చర్ల, డిసెంబర్ 13:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని గరియాబంద్ ఇందగావ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని ఒడిశా సరిహద్దుకు సమీపంలో ఉన్న అమ్లి గ్రామ అడవిలో భద్రతా దళాలు పెద్ద విజయాన్ని సాధించాయి.

పోలీసులు సి ఆర్ పీ ఎఫ్ సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ సమయంలో నక్సలైట్ ల డంప్‌ను స్వాధీనం చేసుకుంది. నివేదికల ప్రకారం, సంఘటన స్థలంలో లభించిన ఐ ఈ డి (ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్) భద్రతా కారణాల దృష్ట్యా దళాలు సురక్షితంగా వాటిని నిర్వీర్యం చేసారు . బి డి ఎస్ బృందం ఒక చెట్టు కింద దాచిన మరొక డంప్ ను కనుగొంది, దాని నుండి వారు రెండు సింగిల్-షాట్ ఆయుధాలు, ఐదు డిటోనేటర్లు, వైర్లు, బ్యాటరీలు, మందులు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు పోలీసులకు స్థానిక గ్రామస్తులకు హాని కలిగించాలని ఉద్దేశించారని పోలీసు అధికారులు తెలిపారు.రెండు డంప్ లను సురక్షితంగా స్వాధీనం చేసుకోవడం ద్వారా భద్రతా దళాలు మావోయిస్టుల కుట్రను భగ్నం చేశాయి. ఈ చర్య ఆ ప్రాంతంలో గ్రామస్తులకు ఉపశమనం కలిగించింది.

## జవాన్ ఆత్మహత్య



**చర్ల, డిసెంబర్ 13:(ప్రజాజ్యోతి ):** ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులోని సోనాబెడలోని ధేకున్‌పాని సిఆర్‌పిఎఫ్ శిబిరం నుండి సంచలనాత్మక సంఘటన వెలుగులోకి వచ్చింది. శిబిరంలో ఉన్న ఒక సైనికుడు తన ఎకె-47 రైఫిల్‌తో తనను తాను కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మరణించిన సైనికుడిని గోపీనాథ్ సబర్‌గా గుర్తించారు. అతను ఒడిశాలోని ఖరియార్ ప్రాంతంలోని ఖర్దారా గ్రామ నివాసి. సంఘటన గురించి సమాచారం అందుకున్న కొమ్నా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆత్మహత్య వెనుక గల కారణం ఇంకా తెలియలేదని పోలీసులు , సి ఆర్ పీ ఎఫ్ అధికారులు చెబుతున్నారు. దర్యాప్తు కొనసాగుతోంది భద్రతా దళాలు ఈ విషయంపై క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నాయి అని అధికారులు అన్నారు .

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

**స్వామి వారిని దర్శించుకున్న శ్రీరంగం నుంచి వచ్చిన పీఠాధిపతి**



**భద్రాచలం, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి శనివారం సందర్భంగా స్వర్ణ తులసార్చన ఆర్జిత సేవలో భాగంగా నిర్వహించారు. స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. అలాగే తమిళనాడులోని శ్రీరంగంకు చెందిన శ్రీ ఫౌండరీ పురస్వామి ఆశ్రమం పీఠాధిపతి శ్రీమద్ అండవన్ దర్శించుకున్నారు ఆయనకు ఆలయ వైదిక సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే లక్ష్మీతాయారు ఆలయంలో ఆయనకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేసారు. వైదిక సిబ్బంది ఆలయ విశిష్టతను ఆయనకు వివరించారు. అదేవిధంగా స్వామి వారిని హైకోర్టు న్యాయమూర్తి ఖాజా శరత్ కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు దంపతులు, స్థానాచార్యులు కేఈ స్థలశాయి, వైదిక పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల తేదీలను ఖరారు

**2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహణ**

**బృహస్పతి గ్రహం కర్కాటక రాశిలో ప్రవేశించిన సమయంలో పుష్కరాలు ప్రారంభమవుతాయి.**

**భద్రాచలం, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి :** దేశవ్యాప్తంగా గోదావరి నదికి 12 ఏళ్లకోసారి నిర్వహించే పుష్కరాల తేదీలు ఖరారు అయ్యాయి. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి ప్రవహించే మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిర్వహించనున్నారు. ఈ పుష్కరాలు 12 రోజుల పాటు జరగనున్నాయి. బృహస్పతి గ్రహం కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయి.2027 జూన్ 26న మధ్యాహ్నం సమయంలో ప్రారంభమై జూలై 7 ఉదయం ముగిస్తాయి. ఈ కాలంలో గోదావరి నదిలో స్నానం చేయడం భక్తులు అత్యంత పవిత్రంగా భావిస్తారు.దేశవ్యాప్తంగా లక్షలాది భక్తులు నది తీరాలకు చేరుకుని స్నానాలు, దానాలు, పూజలు నిర్వహిస్తారు.ఇందుకు సంబంధించి ఏడాది ముందు నుంచే పుష్కర గాట్లు, నదీ తీర ఆలయాలను ప్రభుత్వాలు అభివృద్ధి చేయనున్నాయి. చివరగా గోదావరి పుష్కరాలు 2015 జూలై 12 నుంచి 23 వరకు జరిగాయి.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకే మద్దతు ఇవ్వాలి:కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ ( టౌన్) , డిసెంబర్1 3 ( ప్రజా జ్యోతి ):** నేడు 14వ తేదీన జరగనున్న పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పం చ్,వార్డు సభ్యులను గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని పేర్కొన్న ఆయన,గ్రామాల సమగ్ర అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజ యం అత్యవసరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత రవాణా, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్,సన్నబియ్యం పంపిణీ,సబ్సిడీపై గ్యాస్, రైతుల రుణమాఫీ,ఎకరానికి రూ.12,000 రైతు భరోసా, సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్,తెల్ల రేషన్ కార్డుల పంపిణీ,ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొస్తున్నాయని కొత్వాల పేర్కొన్నారు.స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తేనే గ్రామాల్లో మౌలిక సదుపాయాలు,అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని స్పష్టం చేశారు. అందుకే రానున్న సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందిందా లేదా అన్నది ప్రతి అధికారి జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే



సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సంబంధిత ఆర్.ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,గ్రామపంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబంధిత పై అధికారులను సంప్రదించి పరిష్కారం పొందాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం శాంతియుతంగా సాగేందుకు ప్రతి సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మూడో విడతలో జిల్లా వ్యాప్తంగా 160 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో 88 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సుమారుగా 1400 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉంటారన్నారు. ముఖ్యంగా గంజాయి అమ్మి వచ్చిన డబ్బులను సైతం రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3 పిడి కేసులను నమోదు చేయడం జరిగిందని, మరో 2 రెండు కేసులు సైతం నమోదు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సైబర్ నేరాల బారినపడి చాలామంది ఆర్థికంగా నష్టపోతున్నారని, అవగాహన కల్పించినప్పటికీ ఏదో ఒక రూపంలో మోసపోతూనే ఉన్నారని తెలిపారు. ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం సంతోషకరమని, ఇల్లందు పోలీసుల పనితీరు భేష్ అని కొనియాడారు. ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాలు, పొలిటికల్ అసెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు ఉండడంవల్ల ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచించినట్లు పేర్కొన్నారు. ఆటోలలో పాఠశాలలకు తరలించే క్రమంలో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించడం జరుగుతుందని, వాటిపై దృష్టి సారించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఇష్టానుసారంగా సంచరించడం జరుగుతుందని వాటిని త్వరలోనే అరికడతామని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా నార్కోటిక్ శిక్షణ పొందిన శునకం చే తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ఇది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రథమమని తెలిపారు. అజ్ఞాతంలో ఉండి లొంగిపోయిన నక్సల్స్ కు నష్టపరిహార చెక్కులను వెంటనే ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా లొంగిపోయిన నక్సల్స్ కదలికలపై నిఘా పెట్టడంతోపాటు, ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో మావోయిస్టుల ఉనికి లేదని, కర్రెగుట్టలు, కొన్ని ఏరియా సరిహద్దుల్లో సంచరించడం జరుగుతుందన్నారు. ఎల్ డబ్ల్యూఈ లకు సంబంధించి 22 నుంచి 25 రోడ్డు పనులను ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్య ఉంటే సంబంధిత నెట్వర్క్ వారితో సిగ్నల్ సమస్య లేకుండా చూస్తానని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను, ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, టి. రవీందర్, ఎస్ఐలు హసీనా, నాగుల్ మీరా, రాజేందర్, సైదా రవూఫ్, శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి...)

డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ముందు లొంగిపోయారు.

**ఇప్పటివరకు లొంగిపోయిన నక్సలైట్లు**

నవంబర్ 8, 2025న, ఏడుగురు నక్సలైట్లు తమ ఆయుధాలతో లొంగిపోయారు. ఈ సంవత్సరం, 2025లో, మొత్తం 19 మంది నక్సలైట్లు లొంగిపోయారు. ఇప్పటి వరకు, గరియాబంద్ జిల్లా నుండి 20 మంది ఇతర జిల్లాల నుండి 12 మంది నక్సలైట్లు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాస ప్రక్రియ అందించబడుతుందని అధికారులు తెలియజేశారు.



# దళితవాడలకు మౌలిక వసతులు కల్పించాలి

**స్వతంత్రం వచ్చిన మారని దళితుల తలరాతలు**

**అభివృద్ధికి నోసుకొని దళిత వాడలు**

**20 వార్డుల్లో పర్యటిస్తాం దళితుల సమస్యలపై ఉద్యమిస్తాం**

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల్ని సాధిస్తాం**



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)** స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా ఎక్కడ ప్రజా సమస్యలు దళిత ఓడల్లో మౌలిక వసతులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది చందంగా ఉందని ప్రజా సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అందు హరీష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదల బతుకులు మారలేదని ప్రతి ఒక్క మనిషికి భూమి విద్య ఉద్యోగం కలిగి ఉండాలని అది రాజ్యాంగం కల్పించిన హక్కని పేదవాడు పేదవాడుగానే ఉంటున్నారని ఉన్నవాడు ఉన్నవాడు లాగే ఉంటున్నారని 15 శాతం ఉంటున్న దళితులు అభివృద్ధికి నోస్కోవట్లేదని ఆయన ఆవేదన చెందారు కనీసం ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు ఊర్లో డ్రైనేజీలు రోడ్లు లేవని వాటిని కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపట్లేదని ఆయన తెలిపారు పేద పల్లెల్లోన పేద వార్డుల్లోన స్లమ్ ఏరియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉండే ఏరియా అయిన ఏ ఎం సి కాలనీ లో డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నారని హామీలకు పరిమితం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ప్రజా సమస్యల పైన ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అవసరమైతే నిరాహార దీక్షలు కూడా చేస్తామని సందర్భంగా ఆయన తెలిపారు.

# దళితవాడలకు మౌలిక వసతులు కల్పించాలి

- స్వతంత్రం వచ్చిన మారని దళితుల తల రాతలు
- అభివృద్ధికి నోసు కొని దళిత వాడలు
- 20 వార్డుల్లో పర్యటిస్తాం దళితుల సమస్యలపై ఉద్యమిస్తాం
- ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల్ని సాధిస్తాం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):** స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా ఎక్కడ ప్రజా సమస్యలు దళిత ఓడల్లో మౌలిక వసతులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నది చందంగా ఉందని ప్రజా సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అందు హరీష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదల బతుకులు మారలేదని ప్రతి ఒక్క మనిషికి భూమి విద్య ఉద్యోగం కలిగి ఉండాలని అది రాజ్యాంగం కల్పించిన హక్కని పేదవాడు పేద వాడు గానే ఉంటున్నారని ఉన్నవాడు ఉన్నవాడు లాగే ఉంటున్నారని 15 శాతం ఉంటున్న దళితులు అభివృద్ధికి నోస్కోవట్లేదని ఆయన ఆవేదన చెందారు కనీసం ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కూడా కల్పించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు ఊర్లో డ్రైనేజీలు రోడ్లు లేవని వాటిని కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపట్లేదని ఆయన తెలిపారు పేద పల్లెల్లోన పేద వార్డుల్లోన స్లమ్ ఏరియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు ఉండే ఏరియా అయిన ఏ ఏం సి కాలనీ లో డ్రైనేజీ లేక ఇబ్బందులు పడుతున్నారని హామీలకు పరిమితం అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక ప్రజా సమస్యల పైన ప్రజాసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అవసరమైతే నిరాహార దీక్షలు కూడా చేస్తామని సందర్భంగా ఆయన తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 13, ప్రజా జ్యోతి:** ఈ నెల 14 న జరగనున్న పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న సర్పం చ్,వార్డు సభ్యులను గెలిపించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఓటర్లను కోరారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంద ని,సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో పేద,బడుగు బలహీనవర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నా రు.ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత రవాణా, 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం,సన్నబియ్యం,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ,రైతుల రుణాల మాఫీ,ఎకరానికి రూ.12,000 రైతు భరోసా,సన్నధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్,తెల్ల రేషన్ కార్డుల పంపిణీ,ఆరోగ్యశ్రీ 2 లక్షల నుంచి 10 లక్షలకు పెంపు వంటి పథకాలను ప్రజలకు అందిస్తున్నది అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తేనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని దానికోసం సర్పంచ్,వార్డ్ సభ్యులు గా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కొత్వాల కోరారు.

# కుట్రలు కుతంత్రాలను వ్యతిరేకించండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- మాస్ లైన్ అభ్యర్థులను గెలిపించండి
- పోటు రంగారావు, గుమ్మడి నరసయ్య




**గుండాల ప్రజా జ్యోతి. 13** కుట్రలు కుతంత్రాలను వ్యతిరేకించి ప్రజాస్వామ్యాన్ని కాపాడే మాస్ లైన్ ప్రజాప్రందా అభ్యర్థులను గెలిపించాలని ప్రజా పంద రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు అన్నారు శనివారం మాస్ లైన్ ప్రజాపంద పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు గుండాల మండలంలో లింగగూడెం ముత్తాపురం గుండాల పడుకోనిగూడెం గ్రామ పంచాయతీలలో వార్డులతోపాటు సర్పంచ్ అభ్యర్థులను నిలబెట్టడం జరిగిందని వారిని గెలిపించాలని కోరారు గుండాల మండల కేంద్రంలో గుండాల గ్రామపంచాయతీ అభ్యర్థిగా ఈసం శ్రీను (శంకర్) పార్టీ నిలబెట్టడం జరిగిందని శంకర్ ఈ ప్రాంత ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలపై అవగాహన ఉన్నవాడని శంకర్ను గెలిపించి ప్రజాస్వామ్యం కాపాడాలన్నారు గుండాల ప్రాంతానికి రోడ్డు కరెంటు లేని రోజులలో గుమ్మడి నరసయ్య బాటన్నలతో ఈ ప్రాంతం రోడ్లు కరెంటును సాధించడం జరిగిందని ప్రజల సమన్వయంతో ఈ ప్రాంతం కుంటలు చెరువులు చేసుకోవడం జరిగిందన్నారు పార్టీ అనేక సమస్యలను పోరాటాల ద్వారా సాధించడం జరిగిందని వారు పేర్కొన్నారు ఎన్నికలు వచ్చేసరికి కొన్ని పార్టీలు కుట్రలు కుతంత్రాలు చేస్తాయని అధికార అండతో రెచ్చిపోయే వారిని ప్రజలు ఓడించాలని కోరారు అధికారులు పోలీసులు ప్రజాస్వామ్యతంగా పనిచేయాలని సూచించారు గుండాల మండల ప్రజలు చైతన్యవంతులని శంకర్ నాడు బాటన్న లింగన్నలతో అడవి లో పని చేసి ప్రజల చైతన్యం పరచడం కోసం తిరిగి ప్రజాసేవ చేసేందుకు తన వంతు పాత్ర పోషిస్తున్నాడని గుండాల పంచాయతీ ఎన్నికల్లో గెలిపించడం ద్వారా తను అనుకున్న లక్ష్యానికి నిస్వార్థంగా పనిచేస్తాడన్నారు మండల కేంద్రంలో సమస్యలను గొంతెత్తి విప్పడానికి శంకర్ గొంతును వినిపించే విధంగా ఆ సమస్యలు పరిష్కారామయ్యే మార్గాన్ని ఎన్నికలలో గెలిపించడం ద్వారా పరిష్కరించబడతాయని వారు అన్నారు టిడిపి యువసేన నాయకులు సాంబయ్య ఆజాదులు మాట్లాడుతూ మండల కేంద్రంలో సంత ప్రభుత్వ దవాఖాన డ్రైనేజీ తదితర సమస్యలు పేరుకు పోతున్నాయని వీటి అభివృద్ధి జరగాలంటే ప్రశ్నించే గొంతు శంకర్ లాంటివాడు కావాలని శంకరును గెలిపించడం ద్వారా సమస్యలు పరిష్కరించబడతాయని గమనించి తమ మాస్ లేని కు మద్దతుని ఇచ్చామన్నారు ఈ కార్యక్రమంలో చంద్ర అరుణ మాచర్ల సత్యం శాంతయ్య కుండాల అభ్యర్థి ఈసం శంకర్ తెల్లం రాజు ఇల్లెందుల నరసింహులు ఇల్లందుల అప్పారావు లక్ష్మయ్య సుగుణ రావు జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు

- వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు పంపిణీ
- టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**కొత్తగూడెం, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర తొలి ప్రెస్ అకాడమీ చైర్మన్, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్ హెచ్ 143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ జన్మదినం సందర్భంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న శ్రీ జ్యోతి వృద్ధ వికలాంగుల ఆశ్రమంలో టియుడబ్ల్యూజే(టీజేఎఫ్ హెచ్ 143) యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో పాటుగా వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ముందుగా అల్లం నారాయణకు యూనియన్ నాయకులు సభ్యులు జర్నలిస్టులు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే(టీజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. అల్లం నారాయణ ప్రెస్ అకాడమీకి చైర్మన్ గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు వారి కుటుంబాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కరోనా కాలంలో వ్యాధి భారిన పడ్డ ప్రతి జర్నలిస్టుకు ఆర్థిక సహాయం అందించిన ఘనత అల్లం నారాయణకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు వారి పిల్లల చదువులకు ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. మీడియా వృత్తిలో ఉన్న అర్హులైన ప్రతి జర్నలిస్టుకు మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో అక్రిడేషన్ కార్డు కూడా జారీ అయిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు అతిపెద్ద మొత్తంలో అక్రిడేషన్లు జారీ చేయించిన ఘనత అల్లం నారాయణదే అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణ గోవింద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి షఫీ, టెంజు అధ్యక్షులు వట్టి కొండ రవి, జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి చింతల చిరంజీవి, టెంజు ఉపాధ్యక్షులు పిట్టల రమేష్, జిల్లా కమిటీ రామకృష్ణ, నరేష్,దుర్గ, ప్రవీణ్, ఈశ్వర్, శేఖర్,వీరు నాయక్, రాజ్ కుమార్, రాందాస్, నాగరాజు, బీరా రవి, ఖాజా, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వాసవి క్లబ్ 2026 నూతన కార్యవర్గం ఎన్నిక




**భద్రాచలం టౌన్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):** శనివారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సత్రం లో వాసవి క్లబ్ భద్రాచలం పూర్వపు అధ్యక్షుల సమక్షంలో 2026 వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు గా వనమా కిరణ్ కుమార్, పెనుగొండ సంతోష్ కుమార్, నాళ్ళ సాయచంద్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సమావేశం వాసవి అధ్యక్షులు తోకల నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల పంచాయతీ ఎన్నికల లో 1 వ వార్డ్ సభ్యునిగా ఎన్నికైన సురే వెంకట చెంచు సుబ్బారావు ను సన్మానించారు ఈ కార్యక్రమం లో 2026 ఎలక్ట్ గవర్నర్, ఎలక్ట్ కాబినెట్ కార్యదర్శి చారుగుళ్ల శ్రీనివాస్, చింతల వినోద్ కుమార్,2026 రీజియన్ చైర్మన్ బండారు కృష్ణయ్య,2025 కాబినెట్ జాయింట్ సెక్రటరీ చారుగుండ్ల రామకృష్ణ, 2025 ప్రధాన కార్యదర్శి అద్దంకి శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా,న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించాలి

- ఎస్ ఐ రాజేందర్

**టేకులపల్లి,డిశంబర్13, ప్రజాజ్యోతి:** మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే గ్రామాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని, ప్రజలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించు కోవాలని టేకులపల్లి ఎస్ ఐ రాజేందర్ అన్నారు.మూడవ విడత గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా శనివారం టేకులపల్లి మండల కేంద్రంలోని దాస్తండా పంచాయతీలో పలు పార్టీల రాజకీయ నాయకులతో టేకులపల్లి ఎస్ఐ రాజేందర్ సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పిస్తామన్నారు.గ్రామ పంచాయతీ పోలింగ్ లో ప్రజలు స్వేచ్ఛ,న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యం ద్వారా లభించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్లు అందరూ నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఎవరి ప్రభావానికి లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని ఎస్ఐ కోరారు. పోలీస్ సిబ్బంది, పలు రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి

- భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):** భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం కోరారు. శనివారంభద్రాచలం క్యాంపునకు విచ్చేసిన తెలంగాణ గౌరవ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్ కి ప్రత్యేకంగా కలిసి,పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ అధికారిక ప్రాతినిధ్య పత్రాన్ని సమర్పించారు.అలాగేభద్రాచలం, మణుగూరు ప్రాంతాల నుండి 600కు పైగా సెషన్స్ ట్రయల్ కేసులు కొత్తగూడెంలో పెండింగ్‌లో ఉన్నాయి అని 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతమైన ఇక్కడి నిరుపేద గిరిజనులకు కొత్తగూడెం ప్రయాణం వల్ల తీవ్ర ఆర్థిక భారం, అసౌకర్యం కలుగుతోంది అని,గిరిజనులకు సత్వర న్యా యం అందించడం అత్యవసరం అని తెలిపారు.కొత్తగూడెం నుండి ఒక అదనపు సెషన్స్ కోర్టును భద్రాచలానికి మార్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ కోటా దేవదానంతో పాటు వైస్ ప్రెసిడెంట్ శ్రీ సున్నం రమేష్, జనరల్ సెక్రెటరీ శ్రీ పుసాల శ్రీనివాస చారి,సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, టీ చైతన్య మోహనకృష్ణ బి రామకృష్ణ, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# గ్రామభివృద్ధి - ప్రజాసేవే నా లక్ష్యం:బండ వెంకటరమణ

- హేమచంద్రపురం కాంగ్రెస్ అభ్యర్థి బండ వెంకటరమణ విస్తృత ప్రచారం
- గ్రామ ప్రజల నమ్మకమే నాకు శక్తి
- ప్రతిఒక్కరి సమస్యకు తక్షణ స్పందన నా వాగ్దానం





**కొత్తగూడెం, డిసెంబర్ 13,(ప్రజాజ్యోతి):** లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బండ వెంకటరమణ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. గతంలో భర్త బండ వెంకటేశ్వర్లు సర్పంచ్ గా కొనసాగారు. ఈసారి ఎస్టీ మహిళ రిజర్వేషన్ కాగా సర్పంచ్ అభ్యర్థి గా బండ వెంకటరమణ పోటీ చేస్తున్నారు. గ్రామంలోని గడప గడపకు భర్తతో కలిసి ప్రచారం నిర్వహిస్తూ గతంలో చేసిన సేవలను ప్రజలకు గుర్తు చేస్తూ కత్తెర గుర్తుకు ఓటు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా బండ వెంకటరమణ మాట్లాడుతూ.. హేమచంద్రపురం గ్రామ అభివృద్ధి నా ఏకైక లక్ష్యం అని, గ్రామ ప్రజల సమస్యలను నేరుగా విని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునే విధానమే నా ధ్యేయం అని పేర్కొన్నారు. గ్రామంలో నీటి సరఫరా, రహదారి మరమ్మతులు, విద్యుత్ సమస్యల పరిష్కారం, గ్రామ పచ్చదనం, పరిశుభ్రత, గ్రంథాలయం, కొత్త రేషన్ కార్డులు, రేషన్ షాపు అంశాలకు ప్రాధాన్యతనిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకం, ఆశీర్వాదాలే తన బలం అని వెంకటరమణ అన్నారు. గ్రామాభివృద్ధి కోసం తాను ముందుకు వచ్చానని, ప్రజల సేవ కోసం పని చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక నాయకులు సహా అనేక మంది పాల్గొన్నారు.

# పలు గ్రామ పంచాయతిలలో ఎమ్మెల్యే కోరంఎన్నికల ప్రచారం

- ఆశీర్వదిస్తే.. సమస్యలు పరిష్కరిస్తా
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య









**టేకులపల్లి,డిసెంబర్13,ప్రజాజ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని గ్రామ పంచాయతీ ప్రజలు ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరిస్తే పంచాయతీలా అభివృద్ధితో పాటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రజలది. గ్రామాల అభివృద్ధి పరిచే పని నాది అని హామీ ఇచ్చారు. మండలంలోని శంభుని గూడెం,చంద్రుతండా, మంగ్యా తండా,బొమ్మనపల్లి, పానుగోతుతండా,సీతారాం పురం, సులానగర్, ముత్యా లంపాడు క్రాస్ రోడ్, టేకులపల్లి,దాసుతండా, గోలియా తండా,బేతంపూడి స్టేజి,9వ మైలు తండా, తడికలపూడి,తావుర్య తండా, పి. కొత్త తండా,రాంపురం, పెగలపాడు గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఎన్నికల ప్రచారం భారీగా జన సంద్రంతో ఎమ్మెల్యే కోరం కనకయ్యకి ఘన స్వాగతం పలుకుతూ ప్రచారంలో పాల్గొన్న ప్రజలు ఎమ్మెల్యే కోరం కనకయ్య రాకతో జోరు అందుకున్న గ్రామాలు.డీజే మోతలతో దద్దరిల్లిన గ్రామలు, ఆడబిడ్డలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డాన్స్ చేస్తూ పండగ వాతావరణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు ఆకాంక్షిస్తూ జోరుగా ప్రచారం శనివారం నిర్వహించారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సురక్షంగా ఉన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఉచిత కరెంటు, గ్యాస్ సబ్సిడీ, రైతు రుణమాఫీ,మహిళలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,గ్రామాల్లో సీసీ రోడ్లు, వంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో నెరవేర్చుకున్నాం అత్యధిక మెజారిటీతో గ్రామ సర్పంచులను గెలిపించి గ్రామాలన్నీ అభివృద్ధి చేసుకుందాం. అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీది పంచాయతిని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.జన ప్రభంజనంతో ఎన్నికల ప్రచారం పండగ వాతావరణంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాం గ్రెస్ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూ క్యాదేవా నాయక్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బండ్ల రజిని,మండల నా యకులు ఇది గణేష్, సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మద్దతు పొందలేఖనే కాంగ్రెస్ దౌర్జన్యాలకు పాల్పడుతుంది

- అవునూరి మధు

**గుండాల ప్రజా జ్యోతి. 13.** ప్రజల మద్దతు పొందలేక కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యాలకు పాల్పడుతుందని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు అన్నారు శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గుండాల గ్రామపంచాయతీ లో తమ పార్టీ అభ్యర్థి కోరం సీతారాములను ఎదుర్కొనలేక కుట్రలు కుతంత్రాలు చేస్తుందని ప్రజలు గమనించాలన్నారు అందులో భాగంగానే జగ్గయ్య గూడెం గ్రామంలో న్యూ డెమోక్రసీ అభ్యర్థి కోరం సీతారాములకు పాత కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలుపుతూ ప్రచారం చేస్తున్న దాన్ని జీర్ణించుకోలేక జగ్గయ్య గూడెం గ్రామానికి చెందిన పొంబోయిన హరినాథ్ ను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రాత్రి కిడ్నాప్ చేసి న్యూ డెమోక్రసీకి ప్రచారం చేయొద్దని బెదిరించడం అత్యంత అప్రజా స్వామిక చర్యని దీన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరారు తమ పార్టీ అభ్యర్థి కోరం సీతారాములకు ప్రచారం చేయొద్దని ఉద్దేశంతోనే శుక్రవారం రాత్రి హరినాథుని బెదిరించడంచేశారని ఓటమి భయంతోనే అధికార కాంగ్రెస్ పార్టీ అనేక అప్రజా స్వామీక పద్ధతులకు దౌర్జన్యాలకు పాల్పడుతుందని దీన్ని ప్రజలు గమనిస్తూ ఉన్నారని ఇలాంటి చర్యలను ప్రజలు ఓటు ద్వారా తిప్పి కొట్టాలన్నారు పాత కాంగ్రెస్ నాయకులైన హరినాథ్ అతని భార్య మాట్లాడుతూ కోరం సీతారాములకు ఓటు వేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని వారికి తెలిపినప్పటికీ వినకుండా ఒకటికి పది సార్లు వెంటపడుతున్నారని శుక్రవారం రాత్రి తనను తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రచారం చేయాలని ఒత్తిడి తెచ్చారని అయినప్పటికీ న్యూ డెమోక్రసీ అభ్యర్థి కోరం సీతారాములకే మద్దతునిస్తామన్నారు ఈ కార్యక్రమంలో అభ్యర్థి కోరం సీతారాములు యాసారపు వెంకన్న ఈసం పాపారావు సమ్మయ్య సుదర్శన్ఈసం కృష్ణ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ పొంబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్ ను గెలిపించండి





**ఇల్లందు, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సిఎస్పీ బస్తీ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ లావణ్య కృష్ణ ప్రసాద్ ను పంచాయతీ ఓటర్లు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం ప్రచారం నిర్వహించారు. మాజీ వైస్ యంపిపి మండల రాము, ఎంపీటీసీ పాయం కృష్ణ ప్రసాద్, ఇంచార్జ్ గిన్నారపు రవి ఆధ్వర్యంలో ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో పంచాయతీలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టారు. పంచాయతీ ప్రజలందరూ ఆలోచించి. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ లావణ్య కృష్ణప్రసాద్ కత్తెర గుర్తుపై ఓట్లు వేసి గెలిపిస్తే మరల ఎమ్మెల్యే కోరం కనకయ్య సంపూర్ణ సహకారంతో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని సర్పంచ్ అభ్యర్థి మోకాళ్ళ లావణ్య కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 2 ఏళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల దరి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా: సర్పంచ్ కిషోర్ నాయక్

- గ్రామాభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక పాత్ర
- మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి



**బూర్గంపహాడ్, డిసెంబర్ 13,(ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13 పంచాయతీలలో గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల పరిధిలోని పుష్కర వనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి 22 నెలల్లో చేసి స్థానిక ఎన్నికలకు వెళ్ళామని అన్నారు. బూర్గంపాడు మండల వ్యాప్తంగా ఉన్న పద్దెనిమిది పంచాయతీలలో ఐదు పంచాయతీలను ఏకగ్రీవము చేసుకున్న ఘనత మన ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఏకగ్రీవం కాలేదని గుర్తు చేశారు. మిగిలిన 13 పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెండు పంచాయతీలు మినహా మిగిలిన అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలిచారని మిగిలిన రెండు పంచాయతీలైన మోతే, కోయగూడెం మన మిత్రపక్షమైన టిడిపి బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలుపేమని పేర్కొన్నారు. కాగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలు మనకు మనమే పోటీపడి చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామం లో వర్గాలుగా విడిపోయి పోటీ చేయడంతో అది బిఆర్ఎస్ పార్టీకి గెలుచుకోవడం మన అనైకృతకు నిదర్శనం అని భవిష్యత్తులో ఎటువంటి వర్గాలకు అవకాశం లేకుండా అందరం ఐక్యతగా పనిచేయాలని నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మన నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని ఆయన ద్వారా కూడా మన గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులను తెప్పించుకోవచ్చు అని అన్నారు. మన మండలంలో ప్రభుత్వం నుంచి వచ్చే తక్కువ నిధులు వచ్చే గ్రామ పంచాయతీలలో సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ స్థానిక ఐటిసి సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు సహకరించే విధంగా ప్రయత్నించాలని కోరారు. అంతకుముందు పలువురు సర్పంచులు పరిచయం చేసుకున్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గ్రామస్తులు తమపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలైన టిడిపి, సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఇదే విధమైనటువంటి మిత్రపక్షంగా ఉంటూ భవిష్యత్తులో ప్రతి ఎన్నికల్లో సమిష్టిగా కృషిచేసి గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి



రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్,టిడిపి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ్ గాంధీ, టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్, ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, టిఎన్టియుసి చైర్మన్ గల్లా నాగభూషయ్య, నూతన సర్పంచులు కిషోర్ నాయక్, బాదం వెంకటేశ్వర రెడ్డి,మంద నాగరాజు, తాటి వాణి, కుంజా కొండమ్మ, బానోత్ నరసింహ, వర్స మంగమ్మ, బొర్ర సుభద్ర, బొల్లి నిరోషా, సురేందర్, పద్మ,చర్పా నాగమణి,తాటి లక్ష్మి , పలు పార్టీల చెందిన నాయకులు పలు గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన వాటి సభ్యులు పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తప్పిదాల వల్లే బీఆర్ఎస్ ఓటమి

- మానే రామకృష్ణ ఆరోపణలు



**భద్రాచలం టౌన్, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ తప్పిదాల వల్లే బీఆర్ఎస్ ఓటమి చెందిందని మానే రామకృష్ణ ఆరోపణ చేశారు. శనివారం భద్రాచలం తెలంగాణ టూరిజం హోటల్‌లో బీఆర్ఎస్ పార్టీ, సీపీఎం పార్టీ సంయుక్తంగా ప్రెస్ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడతూ ఈ ప్రభుత్వం, ఎన్నికల అధికారుల తీవ్ర తప్పిదాల కారణంగానే బీఆర్ఎస్ పార్టీకి సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి ఎదురైందని ఆరోపించారు. ముఖ్యంగా ఓటర్ స్లిప్పులు ప్రజలకు పంపిణీ చేయకపోవడం వల్ల చాలా మంది ఓటర్లకు తమ ఓటు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.అదేవిధంగా, అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల్లో విపరీతంగా డబ్బు పంపిణీ వారు చేసారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నేతలు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, గడ్డం స్వామి, బాల నర్సారెడ్డి పాల్గొనగా, బీఆర్ఎస్ పార్టీ అకోజు సునీల్ కుమార్ తదితర నాయకులు హాజరయ్యారు.

# అయ్యప్ప స్వాముల పాదయాత్ర





**చర్ల, డిసెంబర్ 13: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శనివారం హింధూ ధర్మంతో దేశం సుబిక్షంగా ఉండాలని కోరుతూ అయ్యప్ప మాలదారులు దండుపేట అయ్యప్ప స్వామి ఆలయం వద్ద నుండి పవిత్ర పుణ్యక్షేత్రం పర్ణశాల వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర గురుస్వామి శివరాజు కిషోర్ నేతృత్వంలో 60 మందికి పైగా అయ్యప్పలు శరణుఘోషతో నిర్వహించారు. సుమారు 20 కిలోమీటర్లు సాగిన ఈ యాత్ర పర్ణశాల వద్ద వరకు సాగి పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి సీతారామచంద్రస్వాములను దర్శించుకున్నారు. గురుస్వామి కిషోర్ మాట్లాడుతూ హిందూ బందువులంతా ఐఖ్యంగా ఉండి ధర్మాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ నెల 20వ తేదీన చర్లలోని త్రికూట దేవాలయం సమీపంలోని జవ్వాది వారి గ్రౌండ్ లో జరిగే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హిందువులంతా సంఘటితమై కార్యక్రమం కు హాజరయి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు.

# చురుగ్గా సాగుతున్న ముక్కోటి పనులు

- పట్టణంలో స్వాగత ద్వారాల ఏర్పాటు





**భద్రాచలం, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో ఈ నెల 20 నుంచి జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాల పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే ఆలయంకు రంగులు వేసే పనులు, చలువ పందిళ్ల నిర్మాణం, ఆలయ పరిసరాల్లో విద్యుత్తు అలంకరణకు ఏర్పాట్లు చురుగా వేగంగా సాగుతున్నాయి., ఈ క్రమంలో శనివారం పట్టణంకు ప్రవేశించే మూడు మార్గాల్లో స్వాగత ద్వారాలను ఏర్పాటు చేశారు. చర్ల, కూనవరం, సారపాక రోడ్డు ప్రవేశ ద్వారాల్లో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సంబంధించిన స్వాగత ద్వారాలను దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. అలాగే ఆదివారం భద్రాచలం సబ్‌కలెక్టరు కార్యాలయంలో ముక్కోటి ఏర్పాట్లపై డివిజన్‌స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం





**అశ్వారావుపేట, డిసెంబర్ 13,ప్రజాజ్యోతి :** కుష్టు వ్యాధి నివారణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కుష్ఠి వ్యాధిగ్రస్తుల అనుమానితుల సర్వే డిసెంబర్ 18వ తేదీ నుండి 31వ తేదీ వరకు కొనసాగుతుందని ఇందులో ప్రతి ఒక్కరు స్క్రీన్ చేయించుకోవాలని వినాయక వైద్యాధికారి రాందాస్ అన్నారు. వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్టు వ్యాధి గుర్తింపు, నివారణపై డిపిఎమ్ఓ మోహన్ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి ముఖ్య లక్షణం స్పర్శను కోల్పోవడం. చర్మం మీద కందిన మచ్చలు ఏర్పడతాయని,రక్తస్రావంతో కూడిన గా యాలు, చర్మంపై బొడిపెలు, పొడి బారిన, గట్టిబడినచర్మం, అరికాళ్ళలో పుండ్లు, ముఖంపై ముడతలతో కూడిన చర్మం, ప్రభావిత ప్రాంతంలో చెమట పట్టకపోవడం, పక్షవాతం, కండరాల బలహీనత, మోచేతులు, మోకాళ్ళ చుట్టూ ఉన్న నరములలో వాపు ఉంటాయన్నారు.ఇంకా పాదాలు, చేతులు పని చేయక పోవడం, చేతి వేళ్లు , కాలి వేళ్ళు చిన్నగా అవుట, పాదం మీద పుండ్లు తగ్గకపోవడం, ముక్కు ఆకతి మారిపోవడం తదితర లక్షణాలు ఉంటాయని,కుష్టు వ్యాధి అనేది బ్యాక్టీరి యా వల్ల సంభవిస్తుందని దీని లక్షణాలు కనబడడానికి సుమారుగా సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల సమయం పడుతుందన్నారు.దీని రూపం స్పర్శ లేని ఎర్రని, గోధుమ రంగు మచ్చలు ఉంటాయని దానికి స్త్రీ పురుష అనే భావన ఉండదని పరిస్థితిని బట్టి ఎవరి శరీరంలోకైనా ప్రవేశించే ఆస్కారం ఉందని దీని బారిన పడిన రోగులను చులకనగా చూడవద్దని వారి పట్ల మంచి అంకితభావంతో ఉండాలి అని కోరారు. వ్యాధి నిర్మూలన దిశగా ప్రజలను చైతన్యవంతం చేయాలని,వారిలో అవగాహన కల్పించాలని, వ్యాధి ముదిరి పోక ముందే చికిత్స చేయించుకోవాలని,ప్రజలను చైతన్యవంతం చేస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ ప్రచారం



**ఇల్లందు టౌన్, డిసెంబర్ 13, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని బాలాజీ నగర్, ఇందిరా నగర్ పంచాయతీలలో శనివారం ఐఎన్టీయూసీ ఇల్లందు ఉపాధ్యక్షుడు జే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు కోసూరి సత్యనారాయణ, మహబూబ్, షాకత్ జానీ, కనకరాజు, ప్రజలు పాల్గొన్నారు.